క్లుప్తంగా

ఉత్తమ సేవలకు అవార్డు



కలెక్టర్ మాధవీలత చేతుల మీదుగా అవార్డును అందుకుంటున్న భరద్వాజ్ నాయుడు

సీతానగరం: కాటవరం ఆర్బీకే వీఏఏ(విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్)గా పనిచేస్తున్న భరద్వాజ్ నాయుడుకి జిల్లా ఉత్తమ సేవా అవార్డు లభించింది. 2022–23 పంట కాలంలో అందించిన విశిష్ట సేవలకు గాను ఈ అవార్డు అందుకున్నారు. శనివారం కొవ్వూరు మండలం పంగిడిలో జరిగిన జిల్లా స్థాయి రైతు దినోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్ మాధవీలత చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. అలాగే జిల్లా ఉత్తమ ఏఓగా కె.సూర్యరమేష్ అవార్డు అందుకున్నారు. వారిని ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, పీఏసీ సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి, ఉమ్మడి జిల్లాల యువజన విభాగం కోఆర్డినేటర్ జక్కంపూడి గణేష్, ఎంపీడీఓ కె.రమేష్, తహసీల్దార్ ఎస్.సత్యనారాయణరాజు, మండల వ్యవసాయశాఖ సిబ్బంది అభినందించారు.

క్రికెట్ టోర్నీ విజేత అంబేడ్కర్ టీమ్



విజయాన్ని కైవసం చేసుకున్న అంబేడ్కర్ టీమ్

రాజానగరం: ముక్కినాడలో యూత్ సర్కిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో మల్లంపూడికి చెందిన అంబేడ్కర్ యూత్ టీమ్ విజయాన్ని అందుకుంది. ఈ పోటీలో పేరారామచంద్రపురానికి చెందిన బులిరెడ్డి టీమ్ 7పాయింట్ల తేడాతో ఓటమి పాలైంది.

ఉపాధి హామీ గ్రామ సభలు

బిక్కవోలు: మండలంలోని పందలపాక, కొమరిపాలెం, ఇలపల్లి, బిక్కవోలు, ఊలపల్లి గ్రామాల్లో శనివారం గ్రామసభలు నిర్వహించారు. 2022–23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి జరిగిన పనుల్లో ఆడిట్ జరిపి గ్రామ సభ ద్వారా వివరాలు వెల్లడించారు. కార్యక్రమంలో ఆయా గ్రామ సర్పంచ్‌లు సబ్బారపు పద్మావతి, వాసంశెట్టి రవికుమార్, లొల్ల భద్రం, సరెళ్ల సుమలత, బండారు రమ్య పాల్గొన్నారు.

సత్తెమ్మ తల్లికు పుట్టింటి సారె సమర్పణ



సారె తీసుకువస్తున్న విజయలక్ష్మి తదితరులు

సీటీఆర్ఐ: స్థానిక నారాయణపురంలో ఉన్న సత్తమ్మ తల్లి ఆషాడ మాసం పుట్టింటి సారె ఉత్సవం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శనివారం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పీఏసీ సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి పాల్గొని అమ్మవారికి సారె సమర్పించారు. ఈ సందర్భంగా జక్కంపూడి విజయలక్ష్మి మాట్లాడుతూ ఏటా అమ్మవారికి ఆషాడ మాసం సందర్భంగా అమ్మవారికి పుట్టింటి సారె సమర్పించడం ఆనవాయితీ వస్తోందన్నారు. మహిళలు భారీ ఎత్తున పాల్గొని అమ్మవారికి పసుపు, కుంకుమ, చలివిడి, పానకం, చీర, గాజులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మానే దొరబాబు, ఆలయ కమిటీ సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

సమష్టి పోరాటాలతోనే ప్రభుత్వ రంగాన్ని రక్షించుకోగలం

ఎల్ఐసీ సదస్సులో ప్రొఫెసర్ ప్రజ్ఞ పిలుపు

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): ఉద్యోగులు, కార్మిక, కర్షకులు పౌర సమాజంతో కలిసి సమష్టి పోరాటాలు చేయడం ద్వారానే ప్రభుత్వ రంగాన్ని రక్షించుకోగలమని, ఇందుకు దేశ వ్యాప్తంగా ప్రజలంతా సమైక్యం కావాలని గీతం యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ సి.ప్రజ్ఞ అన్నారు. శనివారం ఉదయం స్థానిక మోడల్ కాలనీలోని ఎల్ఐసీ ఉద్యోగుల సంఘం భవనంలో జరిగిన పూలే అంబేడ్కర్ స్మారక సదస్సులో ప్రభుత్వ రంగం ఎదుర్కొంటున్న సవాళ్లు–కర్తవ్యాలు అనే అంశంపై డాక్టర్ ప్రజ్ఞ ముఖ్యవక్తగా పాల్గొని ప్రసంగించారు. సదస్సుకి ఇన్సూరెన్స్ ఉద్యోగుల సంఘం ఉభయ గోదావరి జిల్లాల అధ్యక్షుడు గుబ్బల రాంబాబు అధ్యక్షత వహించారు. సమావేశానికి తొలిత పూలే అంబేడ్కర్ చిత్రపటాలకు ప్రజ్ఞ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉద్యోగుల సంఘం నాయకులు పి.సతీష్, ఎం.కోదండరాం ఎస్.గన్నేయ్య, ఏకే విశ్వనాథ్, ఆర్.శిరీష తదితరులు ప్రసంగించారు.



ఈలకొలనులో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న జెడ్పీకో–ఆప్షన్ సభ్యుడు చంద్రన్న



మండలంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలు వేస్తున్న నాయకులు



జి.మామిడాడలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎంపీపీ కేతా తులసి



గోకవరంలో పేదలకు చీరలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ శ్రీవల్లి దంపతులు



చినకొండేపూడిలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న పార్టీ నాయకులు

స్ఫూర్తి ప్రదాత వైఎస్సార్

- రాజానగరంలో ఉచిత మెగా వైద్య శిబిరం
- కోరుకొండలో రక్తదాన శిబిరం
- ఆరోగ్య రాజానగరం కోసం జేఆర్ఎం ఫౌండేషన్ సేవలు
- ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి రాజా



అనపర్తిలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి



కోరుకొండ రక్తదాన శిబిరంలో దాతలను అభినందిస్తున్న ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు జక్కంపూడి రాజా

రాజానగరం: మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి స్ఫూర్తితో, ఆయన తనయుడు జగన్‌మోహన్‌రెడ్డి ప్రోత్సాహంతో నియోజకవర్గాన్ని ఆరోగ్య రాజానగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని స్థానిక ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి రాజా తెలిపారు. దివంగత నేత వైఎస్సార్ జయంతిని నియోజకవర్గంలో శనివారం వాడవాడలా నిర్వహించారు. ఈ సందర్భంగా జక్కంపూడి రామ్మోహనరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాజానగరంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఉచిత మెగ వైద్య శిబిరం, కోరుకొండలోని ఆదిత్య ఫంక్షన్ హాలులో రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్య శిబిరంలో ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడారు. దివంగత నేత వైఎస్సార్, సీఎం జగన్ బాటలో నడుస్తూ తన నియోజవర్గాన్ని ఆరోగ్యవంతంగా ఉండేలా చేయాలనే సంకల్పంతో పయనిస్తున్నానన్నారు. జక్కంపూడి రామ్మోహనరావు ఫౌండేషన్, వైఎస్సార్ – జక్కంపూడి రామ్మోహనరావు బ్లడ్ బ్యాంకు, అక్షయ సంజీవని పథకం, జెఆర్ఎం ఫౌండేషన్ ద్వారా పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. వైఎస్సార్ సీపీ పీఏసీ సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రజల నుంచి ప్రభుత్వ పాలనపై అభినందనలు వెల్లువిరుస్తుంటే చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు లేనిపోని ఆరోపణలతో బురద జల్లే ప్రయత్నాలు చేస్తున్నాయని విమర్శించారు.

వైద్య శిబిరం..

జీఎస్ఎల్, సుభద్ర ఆస్పత్రుల సహకారంతో రాజానగరంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ఎమ్మెల్యే జక్కంపూడి రాజా సతీమణి డాక్టర్ రాజశ్రీ పాల్గొని రోగులకు వైద్యసేవలందించారు. శిబిరంలో సుమారు 40 మంది వైద్యులు అన్ని రకాల వ్యాధులకు పరీక్షలు చేసి, మందులు అందించారు. అవసరమైన వారికి శస్త్ర చికిత్సలకు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు వాసంశెట్టి పెదవెంకన్న, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దూలం పెద్ద, కోకన్వీనర్ గండి నానిబాబు, మాజీ కన్వీనర్ మండారపు వీర్రాజు, మండల సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షుడు కోలపాటి వెంకన్న, స్థానిక సర్పంచ్ కుందేటి ప్రసాద్, వైఎస్సార్ సీపీ రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు అడబాల చినబాబు తదితరులు పాల్గొన్నారు.

గోకవరం: గ్రామంలో ఎంపీపీ సుంకర శ్రీవల్లి, వీరబాబు దంపతుల ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహించారు. స్థానిక పాతబస్టాండ్ సమీపంలోని వైఎస్ రాజశేఖరెడ్డి విగ్రహానికి ఎంపీపీ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎంపీపీ దంపతులు 50 మంది మహిళలు, వృద్ధులకు చీరలు, స్వీట్లు పంపిణీ చేశారు. సచివాలయాల మండల కన్వీనర్ దాసరి రమేష్, ఎస్సీసెల్ జోనల్ ఇన్‌చార్జి గుల్లా ఏడుకొండలు, దాసరి చిన్నబాబు, సుంకర వెంకటరమణ, కర్రి సూరారెడ్డి, టౌన్ కన్వీనర్ చింతల అనిల్‌కుమార్, నరాలశెట్టి నర్శయ్య, తుమ్మల చిన్నబ్బు పాల్గొన్నారు.

సీతానగరం: సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజల హృదయాల్లో నిలిచారు దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి అని సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు పెదపాటి డాక్టర్‌బాబు పేర్కొన్నారు. శనివారం సీతానగరం మదర్‌థెరిస్సా సెంటర్‌లో దివంగత రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కేక్ కట్ చేశారు. పలువురికి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వలవల వెంకట్రాజు, ఉప సర్పంచ్ ద్వారంపూడి రామకృష్ణ, ఎస్సీ నాయకులు అంబటి రమణ, మద్దాల కొండలరావు, ధాకే రఘు, కాంద్రు వీరన్న, చిరికి రమణ, పెదపాటి ప్రసాద్, కోలా శ్రీను, అదికారి శ్రీను తదితరులు పాల్గొన్నారు. చినకొండేపూడి, ఇనుగంటివారిపేట, వంగలపూడి గ్రామాల్లో వైఎస్సార్ జయంతిని నిర్వహించారు. సీతానగరంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అయిల శేషగిరి వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు దుళ్ల సూర్యనారాయణ, పిర్ల గణేష్, మట్ట రాము, రాజమహేంద్రవరం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రెసిడెంట్ దూలం కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

కోరుకొండ మండలంలో

మధురపూడి: దివంగత నేత వైఎస్సార్ జయంతి కోరుకొండ మండలంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ క్రొవ్విడి సర్రాజు మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమ పథకాలు అందించి అందరి మనస్సులో చెరగని ముద్రగా దివంగత మహానేత రాజశేఖరరెడ్డి నిలిచారన్నారు. కాపవరం సెంటర్, దోసకాయలపల్లి, కోటికేశవరం, గుమ్ములూరు, నర్సాపురం, తదితర గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహాలు, చిత్ర పటాలకు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు.

రైతు సంక్షేమమే లక్ష్యం

అనపర్తి: రైతు సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకుసాగుతోందని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి 74వ జయంతి వేడుకలు శనివారం మండలంలోని వివిధ గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. స్థానిక కెనాల్ రోడ్డులోని వైఎస్సార్ విగ్రహానికి ఎమ్మెల్యే గజమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ పాలన రైతులకు ఓ స్వర్ణయుగమని అన్నారు. సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న వ్యవసాయానికి ఊతమిచ్చి రైతన్నను రాజుగా చేసేందుకు వైఎస్సార్ వేసిన ప్రతి అడుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అంసూరి సూర్యనారాయణ, సర్పంచ్ వారా కుమారి, ఏఎంసీ చైర్మన్ సబ్బెళ్ల కృష్ణారెడ్డి, పార్టీ రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరక్టర్ సత్తి రామకృష్ణారెడ్డి, పార్టీ గ్రామ కమిటీ కన్వీనర్ నల్లమిల్లి మురళీమోహన బాలకృష్ణారెడ్డి, ఎంపీటీసీ కొండేటి భీమేష్, చిర్ల వీర్రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రామవరంలో..

మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి అన్నదాతల గుండెల్లో చెరగని 'రాజ' ముద్ర వేశారని అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సబ్బెళ్ల కృష్ణారెడ్డి అన్నారు. వైఎస్సార్ జయంతిని మండలంలోని రామవరంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని రైతు భరోసా కేంద్రం వద్ద సర్పంచి గిరడా గంగాభవాని అధ్యక్షతన రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు నల్లమిల్లి భాగ్యలక్ష్మి, గొలుగూరి గౌతమి, అధిక సంఖ్యలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రంగంపేట: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి సేవలు చిరస్మరణీయమని జెడ్పీటీసీ సభ్యుడు పేపకాయల రాంబాబు తెలిపారు. వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా శనివారం సుభద్రంపేట గ్రామంలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ కూటి సాయి తాతారావు, గ్రామ కన్వీనర్ మలిరెడ్డి బలరాం మ్మూర్తి, గుద్దటి గంగాధరం పాల్గొన్నారు. ఈలకొలనులో జెడ్పీకో–ఆప్షన్ సభ్యుడు లంక చంద్రన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సింగంపల్లిలో వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నల్లా శ్రీనివాసరావు పూలమాల వేసి నివాళులర్పించారు. సర్పంచ్ తుట్టా శివశంకర ఆనంద్, ఎంపీటీసీ మేడిశెట్టి సుబ్బన్న పాలొన్నారు.

కోరుకొండలో రక్తదాన శిబిరం

మధురపూడి: మహానేత దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా కోరుకొండలో రక్తదాన శిబిరం నిర్వహించారు. శిబిరంలో 54 మంది యువకులు రక్తం దానం చేశారు. రక్తదానం చేసిన దాతలను రాజానగరం ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి రాజా అభినందించారు. శనివారం డాక్టర్ వైఎస్సార్–జక్కంపూడి రామ్మోహనరావు బ్లడ్ బ్యాంకు ఆధ్వర్యంలో స్థానిక ఆదిత్య ఫంక్షన్ హాలులో నిర్వహించిన రక్తదాన శిబిరానికి ఆయన హాజరై మాట్లాడారు. తొలుత రాజశేఖరరెడ్డి చిత్ర పటానికి ఆయన పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన సతీమణి డాక్టర్ రాజశ్రీతో కలిసి దాతలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కర్రి నాగేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ నక్కా రాంబాబు, వ్యవసాయ సలహామండలి చైర్మన్ క్రొవ్విడి సర్రాజు, పార్టీ మండల కన్వీనర్ అడపా కనకరాజు, కో–కన్వీనర్ గణేశుల పోసి, సర్పంచుల సమాఖ్య మండలాధ్యక్షుడు కడియాల పాపారావు, వైఎస్సార్ సీపీ నాయకులు బొరుసు బద్రి, తాడి హరిశ్చంద్రప్రసాద్ రెడ్డి, మద్దాల రమణ, ఉల్లి గణ, చీంద్రిం హరివర్మ, అడపా బాబి, హరిబాబు పాల్గొన్నారు. జక్కంపూడి బ్లడ్ బ్యాంకు డాక్టర్ రాజశ్రీ, ఫౌండేషన్ ట్రస్టీ పట్నాయక్, పీఆర్వో విజయ్ సేవలందించారు.

పెదపూడి: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేదల పాలిట పెన్నిధి అని ఎంపీపీ కేతా తులసి అన్నారు. జి.మామిడాడలో వైఎస్సార్ జయంతి, రైతు దినోత్సవం కార్యక్రమాల్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ తులసి వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లంక మున్ని, ఉప సర్పంచ్ మేడపాటి తాతారెడ్డి, వైస్ ఎంపీపీ ద్వారంపూడి పద్మ తదితరులు పాల్గొన్నారు. కాండ్రేగుల లో జెడ్పీటీసీ పేపకాయల వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి వేడుకలు జరిగాయి. పెదపూడి, రామేశ్వరం, కరకుదురు, పెద్దాడ, చింతపల్లి, పైన, వేండ్ర తదితర గ్రామాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు మహానేత జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

బిక్కవోలు: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సంక్షేమ రథ సారథి అని ఏఎంసీ మాజీ చైర్మన్ జంగా వీర వెంకట సుబ్బారెడ్డి అన్నారు. శనివారం మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతిని పురస్కరించుకుని బిక్కవోలు వైఎస్సార్ సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కేక్ కట్ చేసి అందరికీ పంచారు. చిన్నారులకు చాక్లెట్లు, బిస్కట్లు పంచారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బుద్ధాల కన్నారావు, వైఎస్సార్ సీపీ గ్రామశాఖ అధ్యక్షుడు తాళ్ల వీర్రాఘవరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పోతుల ప్రసాద్‌రెడ్డి, ఉప సర్పంచ్ డాక్టర్ జంగా మురళీకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

స్ఫూర్తి ప్రదాత వైఎస్సార్

'నన్నయ' వీసీ ఆచార్య పద్మరాజు

రాజానగరం: వినూత్న ఆలోచనలు, పథకాలతో ఉమ్మడి రాష్ట్రాభివృద్ధికి ఎనలేని సేవలందించిన వైఎస్ రాజశేఖరరెడ్డి అందరికీ స్ఫూర్తి ప్రదాతని ఆదికవి నన్నయ యూనివర్సిటీ వీసీ ఆచార్య కె.పద్మరాజు అన్నారు. దివంగతనేత వైఎస్సార్ జయంతి సందర్భంగా యూనివర్సిటీలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి. అశోక్, పలువురు అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.



'నన్నయ'లో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం


- ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి రాజా
- పశ్చిమగానుగూడెంలో గడప గడపకూ మన ప్రభుత్వం



గానుగూడెం గడప గడపకూ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఎమ్మెల్యే జక్కంపూడి రాజా

మధురపూడి: పేదల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పని చేస్తున్నారని రాజానగరం ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి రాజా అన్నారు. శనివారం కోరుకొండ మండలం పశ్చిమగానుగూడెం గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఎమ్మెల్యే ప్రతి ఇంటికీ వెళ్లి పలకరించారు. ప్రభుత్వ పథకాలను వివరించి గ్రామస్తులు పొందుతున్న లబ్ధిని తెలియజేశారు. అనంతరం గ్రామంలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వెంటనే సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశ్చిమగానుగూడెం అభివృద్ధి కోసం రూ.2.70 కోట్లతో కేటాయించి నట్టు తెలిపారు. ప్రతి ఇంటికీ మంచి నీరందిస్తున్నామన్నారు. సీఎం జగన్ ప్రజల అభివృద్ధి కోసం పలు పథకాలు అమలు చేశారన్నారు. ఇచ్చిన హామీలన్నీ అమలు చేసిన సీఎం జగన్‌ను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కర్రి నాగేశ్వరరావు, పార్టీ మండల కో–కన్వీనర్ గణేశుల నాగేశ్వరరావు, సర్పంచుల సమాఖ్య మండలాధ్యక్షుడు కడియాల పాపారావు, నాయకులు నేతుల చిన్ని, బొండాడ చందు, మేడిశెట్టి రామచంద్రరావు, బత్తిన వెంకట్రావు, వెలిసెట్టి స్వామి, మేడిశెట్టి శివరామకృష్ణ, ఖండవల్లి పెద్దిరాజు, పిల్లి సురేష్, మామిడిపల్లి సతీష్ పాల్గొన్నారు.

8,793 మంది రైతులకు లబ్ధి



రైతు దినోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏఓ శ్రీనివాస్

రంగంపేట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న వైఎస్సార్ రైతు భరోసా పథకం ద్వారా మండలంలోని 8,793 మంది రైతులకు ఒక్కో దఫాలో రూ.5,500ల చొప్పున వారి ఖాతాల్లో జమైందని మండల వ్యవసాయాధికారి కూరాకుల శ్రీనివాస్ తెలిపారు. శనివారం స్థానిక రైతు భరోసా కేంద్రం వద్ద నిర్వహించిన రైతు దినోత్సవంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయ యాంత్రీకరణ రెండో విడతలో మండలంలోని 6 రైతు గ్రూపులకు రూ.12,69,074లు సబ్సిడీ జమయ్యిందన్నారు. వైఎస్సార్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర చేనేత విభాగం కార్యదర్శి పాలాటి నాగేశ్వరరావు, రైతులు పాల్గొన్నారు.

ప్రజల చెంతకే పారదర్శక పాలన

- కలెక్టర్ కె.మాధవీలత, ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి
- కుతుకులూరులో ప్రభుత్వ భవనాల ప్రారంభం



ప్రభుత్వ భవనాల ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ కె.మాధవీలత, ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి

అనపర్తి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టి ప్రజల చెంతకే పారదర్శక పాలన తీసుకొచ్చారని కలెక్టర్ మాధవీలత, ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. మండలంలోని కుతుకులూరులో రూ.79.30 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వెల్‌నెస్ సెంటర్ భవన సముదాయాలను వారిద్దరూ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ ప్రభుత్వ సేవలు ప్రజలకు సత్వరంగా అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. నియోజకవర్గ పరిధిలో అర్హులందరికీ ఇళ్ల స్థలాలిచ్చేందుకు భూసేకరణ ప్రక్రియ పూర్తయిందని, త్వరలోనే ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ ద్వారా సీఎం జగన్ గ్రామ స్వరాజ్యానికి నాంది పలికారన్నారు. అవినీతి రహిత పాలన అందిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలు మద్దతివ్వాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ అంసూరి సూర్యనారాయణ, జెడ్పీటీసీ సత్తి గీతావరలక్ష్మి, రాష్ట్ర రైతు విభాగం నేత కొవ్వూరి త్రినాథరెడ్డి, అనపర్తి ఏఎంసీ చైర్మన్ సబ్బెళ్ల కృష్ణారెడ్డి, రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ సత్తి రామకృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ పులగం బుల్లిరెడ్డి, సర్పంచ్ గొల్లు హేమతులసి, ఉప సర్పంచ్ సబ్బెళ్ల నాగిరెడ్డి, డైరెక్టర్ ఆఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి కర్రి రాంగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయాలి

- కథ చెబుతావా ఊ కొడతాం కథల పోటీల్లో విజేతలకు బహుమతులు



పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

సీటీఆర్ఐ: విద్యార్థులలో సృజనాత్మకతను వెలికితీయాలని సాధు స్త్రీ మఠం పీఠాధిపతి సాధు గాయత్రి బాయి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మ ప్రచార పరిషత్ తూర్పు గోదావరి జిల్లా శాఖ ఆధ్వర్యంలో కథ చెప్తావా ఊకొడతాం అను శీర్షికతో విద్యార్థులకు కథల పోటీలు స్థానిక వీరభద్రపురం సాధు స్త్రీల మఠంలో నిర్వహించారు. అనంతరం విజేతలకు నగదు బహుమతులు అందజేశారు. ఈ కథల పోటీలు జూనియర్, సీనియర్ విభాగాల్లో నిర్వహించారు. ఈ కథల పోటీల్లో 125 మంది విద్యార్థులు పాల్గొనగా సీనియర్స్ విభాగంలో మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతి విజేతలు ప్రణతి, సాయి శ్రీభగవాన్, శ్రీజలు బహుమతులను పొందారు. జూనియర్స్ విభాగంలో మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులను వరుసగా హర్షిత, చంద్ర పద్మిని, సౌగంధిక బహుమతులు అందుకున్నారు. ఈ పోటీల్లో విజేతలకు మొదటి బహుమతి రూ.1000, రెండో బహుమతి రూ.750, మూడో బహుమతి రూ.500 అందజేశారు. బహుమతులు విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయనిర్ణేతులుగా దీపిక, సీతమహాలక్ష్మి వ్యవహరించారు.

పుష్కరాల రేవుకు చేరిన శ్రీవారి పాదాలు



శ్రీవారి పాదాలకు వేద ఆశీర్వచనం నిర్వహిస్తున్న పండితులు

ప్రకాశం నగర్: కాకినాడ నుంచి తిరుమలకు నడిచి వెళ్లి, తిరుమల నుంచి శ్రీవారి పాదాలతో కాకినాడకు కాలినడకన ప్రదక్షిణ పాదయాత్ర చేస్తున్న భోగి గణపతి పీఠం వ్యవస్థాపకులు దుసర్లపూడి రమణరాజు స్వామి శనివారం సాయంత్రం పుష్కరాల రేవుకు చేరి పుణ్యస్నానం ఆచరించారు. ఆయనకు పండితులు ఘన స్వాగతం పలికారు. శ్రీవారి పాదాలకు వేదశీర్వచనం నిర్వహించారు.

ఈ సందర్భంగా రమణరాజు స్వామి మాట్లాడుతూ తిరుమలకు కాలినడకన వెళ్లి కాకినాడలో భోగి గణపతి పీఠానికి శ్రీవారి పాదాలు ప్రతిష్ఠ చేయడం పూర్వకాలంలో మహా మునులు చేపట్టిన దైవకార్యం వంటిదన్నారు. 1300 కిలోమీటర్ల పాదయాత్రలో 1200 కిలోమీటర్లు పాదయాత్ర పూర్తయిందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పండితులు భక్తులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా టేబుల్ టెన్నిస్

ప్రకాశం నగర్: జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఏపీ స్టేట్ ర్యాంకింగ్ టేబుల్ టెన్నిస్ పోటీలు రాజమహేంద్రవరం గోదావరి గట్టున ఉన్న శ్రీత్యాగరాజ నారాయణ దాసు సేవ సమితి ఆడిటోరియంలో రెండో రోజు శనివారం ఉత్సాహంగా కొనసాగాయి. శుక్రవారం లీగ్ కం నాకౌట్ పద్ధతిలో సాగిన పోటీలు శనివారం అన్ని విభాగాల్లో మెయిన్ డ్రాకు చేరుకున్నాయి. పది టేబుల్స్‌పై హోరాహోరీగా జరుగుతున్న ఈ పోటీలను ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ వి.భాస్కర్ రామ్ పర్యవేక్షించి క్రీడాకారులకు అవసరమైన ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. చివరి రోజు ఆదివారం క్వార్టర్ ఫైనల్స్, సెమీ ఫైనల్స్ నిర్వహించి విజేతలను ప్రకటించే అవకాశం ఉందని అసోసియేషన్ కార్యదర్శి వీటీవీ సుబ్బారావు తెలిపారు.